# నేడు రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్

- ABVP గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వి తేజ
- ప్రైవేట్,కార్పొరేట్ విద్యా మాఫియాకు బ్రాండ్ అంబాసిడర్ లా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి...
- రేషనలైజేషన్ పేరుతో 23000 ప్రభుత్వ స్కూళ్ల మూసివేతకు కుట్ర...
- ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీకి ప్రభుత్వం రెడ్ కార్పేట్...

**దశ ఓయూ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య నిర్వీర్యం అవుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడని, ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ... ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ABVP ఆధ్వర్యంలో జూన్ 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లుగా ఒక ప్రకటన లో ఎబివిపి హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వి తేజ తెలిపారు.

ఈ సందర్భంగా పృథ్వి తేజ మాట్లాడుతూ" రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని కుట్ర చేస్తున్నాడని, అందుకే రేషనలైజేషన్ పేరుతో 23000 ల పాఠశాలలను మూసేందుకు కంకణం కట్టుకున్నాడని,ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఏజెంట్ లా వ్యవహరిస్తున్నాడని, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం రెడ్ కార్పేట్ పరిచిందని ఎద్దేవా చేశారు.వెంటనే ప్రభుత్వం ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు,కార్పొరేట్ స్కూళ్లలో పేద విద్యార్థులకు ఉచితంగా 25% సీట్లను అందించే విద్యాహక్కు చట్టాన్ని ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు పర్యవేక్షణ లేకుండా నడుస్తున్నాయని కావున ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.



ఒక పర్మిషన్ పేరు మీద పలు బ్రాంచు లు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరనుంచి ఆర్థిక దోపిడీకి పాల్పడుతు సరస్వతి నిలయాలు లాంటి పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అదేవిధంగా గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని,NEP 2020ని,విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలలు రీ ఓపెన్ అయిన ఇంతవరకు విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో "బ్రేక్ ఫాస్ట్ స్కీమ్" ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాడి పెట్టాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని నియంత్రించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న ఏబీవీపీ పాఠశాలల బందుకు పిలుపునిచ్చింది. కావునా విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## జాతీయ కిక్‌బాక్సింగ్‌లో బంగారు పతకం..

- ఇటలీలో భారత్‌కు ప్రాతినిధ్యం
- హైదరాబాద్‌లో జరిగిన జాతీయ సాయి పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారిణి బోయినపల్లి శ్రీనిక .

**దశ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బోయినపల్లి శ్రీనిక బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. ఈ విజయంతో ఇటలీలో జరగనున్న అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుంది. దేశవ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచిన ఆమె, భారత జెండాను అంతర్జాతీయ వేదికపై ఎగురవేయడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా క్రీడాభిమానులు, పలువురు ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, ఇటలీలో జరిగే పోటీల్లో కూడా విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలు, పదవులే ముఖ్యమా?: మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

- లష్కర్‌గూడ బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ ధర్నా..
- వారం రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ఉద్యమం హెచ్చరిక.




**దశ, అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని లష్కర్‌గూడ బ్రిడ్జి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలతో కలిసి లష్కర్‌గూడ బ్రిడ్జి వద్ద నిరసన చేపట్టారు. మాజీ ఎంపీటీసీ సీకసాయి గౌడ్ ఆధ్వర్యంలో లష్కర్‌గూడ బ్రిడ్జి వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ లష్కర్‌గూడ, సుర్మాయిగూడ, అనాజ్‌పూర్, మజీద్‌పూర్, గుంతపల్లి, గండిచెరువు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ప్రమాదకర బ్రిడ్జి కారణంగా ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.6.40 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడం ప్రజల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు ప్రజా సమస్యల పరిష్కారం కంటే మంత్రి పదవిపైనే ఎక్కువ ఆసక్తి ఉందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులకు శిలాఫలకాలు మార్చడం కాకుండా, నిర్మాణాలను పూర్తి చేసి చూపించాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భారీ వర్షాలు కురిసేలోపు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తేనే ప్రజల ప్రాణాలు సురక్షితంగా ఉంటాయని పేర్కొన్నారు. గతంలో ఈ బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాదంలో కారు నీటిలో మునిగి ఇద్దరు మృతి చెందిన ఘటనను ప్రభుత్వం గుర్తు చేసుకోవాలని అన్నారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బ్రిడ్జి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ డీజీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- విద్యాశాఖ అనుమతులు లేకుండా నడుస్తున్న ఎస్ఆర్ డీజీ పాఠశాలను సీజ్ చేయాలి: ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్




**దశ ఓయూ :** ఇండస్ట్రియల్ ఏరియాలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ డీజీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నాచారం లోని పాఠశాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా *ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన ప్రాంతంలో పాఠశాల నిర్వహించడం విద్యార్థుల ఆరోగ్యం, భద్రత మరియు భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రాంతం రెడ్ మరియు ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలు ఉన్న పారిశ్రామిక వాడగా గుర్తించబడిందన్నారు. ఇలాంటి ప్రాంతాల్లో పరిశ్రమల వల్ల గాలి, నీరు, శబ్ద కాలుష్యం ఏర్పడే అవకాశం ఉండటంతో విద్యార్థుల విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.

పాఠశాలల స్థాపనకు సంబంధించి విద్యాశాఖ, స్థానిక సంస్థలు, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి మరియు ఇతర సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థుల భద్రతకు సంబంధించిన అన్ని ప్రమాణాలు పాటించాల్సి ఉంటుందని తెలిపారు. సంబంధిత శాఖలు ఎస్ఆర్ డీజీ పాఠశాల అనుమతులు, భవన భద్రత, భూ వినియోగ నిబంధనలు, కాలుష్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ అనుమతులు కలిగిన, అన్ని నిబంధనలు పాటిస్తున్న పాఠశాలల్లోనే చేర్పించాలని ఏఐవైఎఫ్ విజ్ఞప్తి చేస్తోందన్నారు . విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడే విధంగా అనుమానాస్పద పరిస్థితుల్లో నడుస్తున్న విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు .విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, పారిశ్రామిక కాలుష్యానికి గురయ్యే ప్రాంతాల్లో విద్యాసంస్థల నిర్వహణను అనుమతించరాదని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ మరియు స్థానిక సంస్థల అధికారులు వెంటనే సంయుక్త తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ నేతలు అలీ, సుధీర్, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు, నాలాల కబ్జాపై విచారణ జరపాలి

- ఉపసర్పంచ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మాజీ ఎంపీటీసీ విష్ణుగౌడ్ డిమాండ్



**దశ, అబ్దుల్లాపూర్‌మెట్ :** బాటసింగారం గ్రామంలో ప్రభుత్వ భూములు, నాలాలను ఆక్రమిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ గ్రామ ఉపసర్పంచ్ నార్లకొండ వెంకటేశ్‌పై మాజీ ఎంపీటీసీ బండిగారి విష్ణుగౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన విష్ణుగౌడ్, బాటసింగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 106లో అనాజ్‌పూర్-కొత్తగూడెం రహదారి వెంట ఉన్న నాలా (వాగు)తో పాటు దానికి ఆనుకుని ఉన్న సుమారు 10 గుంటల ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా, నాలాలో మట్టి పోసి ఆక్రమించి కడీలు నాటడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. అధికారుల అండదండలతోనే ఈ ఆక్రమణలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. బాటసింగారం, కొత్తగూడెం గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములపై బినామీల పేర్లతో కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపించిన విష్ణుగౌడ్, రెవెన్యూ శాఖతో పాటు విజిలెన్స్ అధికారులు లోతైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉండి ప్రభుత్వ భూములను ఆక్రమించడం సమంజసం కాదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు, నాలాల ఆక్రమణలకు పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఆక్రమణలను తొలగించి భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. "ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే కబ్జాలకు పాల్పడితే ప్రజలు ఎవరిని నమ్మాలి?" అని మాజీ ఎంపీటీసీ బండిగారి విష్ణుగౌడ్ ప్రశ్నించారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జన్‌ను నియమించాలి: సీపీఐఎంఎల్ మాస్‌లైన్



**దశ,భద్రాచలం:** నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జనరల్ సర్జన్ లేకపోవడం వల్ల పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు సాయన్న, మునిగేలా శివప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఐటీడీఏ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని, అక్కడ లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. జనరల్ సర్జన్‌ను తక్షణమే నియమించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ఆసుపత్రిలో గతంలో పనిచేసిన డాక్టర్ ప్రశాంత్‌పై ప్రజల్లో ఉన్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని ఆయనను తిరిగి భద్రాచలం ఆసుపత్రికి నియమించరాదని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, సిబ్బందిని నియమించాలని, కంటి ఆపరేషన్లకు అవసరమైన పరికరాలను మరమ్మతు చేసి సేవలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## వీరాపురం ఇసుక రీచ్ వివాదాన్ని పరిష్కరించి రెండు గిరిజన సొసైటీలకు సమన్యాయం చేయాలి: అలెం కోటి



**దశ, పినపాక :** దుగినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వీరాపురం ఇసుక రీచ్‌కు సంబంధించి రెండు ఆదివాసి ఇసుక సొసైటీల మధ్య కొనసాగుతున్న వివాదాన్ని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే పరిష్కరించి రెండు సొసైటీలకు సమన్యాయం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనేతర రైజింగ్ కాంట్రాక్టర్ల కుట్రల నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ చేసిన తీర్మానం చట్టబద్ధం కాదని పేర్కొన్నారు. 1996 పీసా (PESA) చట్టం, 2011 సవరణల ప్రకారం షెడ్యూల్ ఏరియాలో గ్రామసభ నిర్వహించే ముందు గ్రామ ప్రజలందరికీ సమాచారం అందించడం గ్రామ పరిపాలన యంత్రాంగం బాధ్యత అని గుర్తు చేశారు. గ్రామసభ నిర్వహించకుండా, గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఒకే సొసైటీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం పీసా చట్టం ఉల్లంఘనగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. ఉన్నతాధికారుల సమక్షంలో గ్రామ ప్రజలందరినీ పిలిచి, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ఆడియో, వీడియో రికార్డింగ్‌తో గ్రామసభ నిర్వహించి రెండు సొసైటీలకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గిరిజనుల హక్కులను కాలరాస్తూ కొందరు గిరిజనేతర కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమాలు, న్యాయపోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద జెంబే డ్రమ్ సర్కిల్‌తో గిన్నిస్ వరల్డ్ రికార్డ్.

*హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన "రిథమ్"*



**దశ,హైదరాబాద్:** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం శనివారం లయ, సంగీతం మరియు ఐక్యతకు ప్రతీకగా మారింది. "రిథమ్ - వరల్డ్'స్ లార్జెస్ట్ జెంబే డ్రమ్ సర్కిల్" పేరిట నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో 2,000 మంది డ్రమర్లు ఒకే వేదికపై, ఒకే లయలో జెంబే డ్రమ్స్ వాయిస్తూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రయత్నంలో పాల్గొన్నారు. ది జెంబే సర్కిల్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సాయి కుమార్ యేలేశ్వరపు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం వేలాది మంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. సంగీతం ద్వారా సమాజంలో ఐక్యత, సానుకూలత మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, గాయకుడు&సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, నిర్వాహకులను అభినందించారు. ప్రపంచ రికార్డు సాధన లక్ష్యంతో పాటు, ఈ కార్యక్రమం "సే నో టు డ్రగ్స్" అనే సామాజిక సందేశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఈ కార్యక్రమం ద్వారా సంగీత శక్తిని ప్రపంచానికి చాటడంతో పాటు, సమాజానికి సానుకూల సందేశాన్ని అందించగలిగినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మా కృతజ్ఞతలు" అని అన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్‌లో నేడు విత్తన మేళా

*రైతు వేదికలో ఉదయం 10 గంటలకు ప్రారంభం.*

*రైతులకు నాణ్యమైన విత్తనాలు, నానో ఎరువుల ప్రదర్శన.*

దశ, అబ్దుల్లాపూర్‌మెట్ : జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు జూన్ 23 న అబ్దుల్లాపూర్‌మెట్ రైతు వేదికలో ఉదయం 10 గంటలకు విత్తన మేళా నిర్వహించనున్నారు. ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న తక్కువ కాల పరిమితి కలిగిన సన్న వడ్ల రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. విత్తన మేళాలో తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్15048), కేఎన్ఎం1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్ వడ్ల విత్తనాలతో పాటు పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో పాలెం పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన పచ్చజొన్న పీఎస్‌పీవై2 రకం, కందులు, కూరగాయల విత్తనాలు కూడా రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. అలాగే నూతన నానో టెక్నాలజీతో రూపొందించిన నానో యూరియా, నానో డీఏపీ ఎరువులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శన స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. వీటి వినియోగం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.



## పార్థివదేహానికి నివాళులర్పించిన తాటి వెంకటేశ్వర్లు



**దశ,దమ్మపేట:** మండలంలోని పార్కలగండి గ్రామం దమ్మపేట మండలం పార్కలగండి గ్రామానికి చెందిన కాక శివశంకర్ ప్రసాద్ గారి తండ్రి కాక గంగరాజు గారు ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ తొలి రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గారు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగరాజు గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తాటి వెంకటేశ్వర్లు గారు వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్కలగండి గ్రామ సర్పంచ్ కొమరం సుశీల గారు, మాజీ సర్పంచ్ బైటి రాజేష్ గారు, తాటి చంద్రం, కొండ్రు రంగయ్య గారు, కారం నాగేంద్రబాబు గారు, పొట్ట వెంకటేష్ గారు, కాక రాజేష్ గారు, తాటి సాయి గారు, బైటి నగేష్ తదితరులు పాల్గొని స్వర్గీయ కాక గంగరాజు గారికి ఘనంగా నివాళులర్పించారు.

## తాత్కాలిక లెక్చరర్ కు దరఖాస్తు ఆహ్వానం

**దశ బూర్గంపహాడ్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో లెక్చరర్ పోస్ట్ ఖాళీగా ఉన్నదని అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి సుశీల సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిజిసిఆర్టి సివిక్స్ 1 పోస్ట్ ఖాళీగా ఉన్నందున ఎంఏ పొలిటికల్ సైన్స్ లో అర్హత కల అభ్యర్థ ులు జిల్లా వారై ఉండాలని ఈనెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కు స్వయంగా వచ్చి సంబంధిత ఒరిజినల్ పత్రాలతో హాజరై దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సర్టిఫికెట్ల మెరిట్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు.

## ఇసుక లారీలతో ట్రాఫిక్ జామ్.. అంబులెన్స్‌కు దారి లేక రోగిని మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు



**దశ,మణుగూరు:** మండలంలోని రామానుజవరం-సాంబాయిగూడెం ప్రధాన రహదారిపై ఇసుక లారీల రద్దీ కారణంగా తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డుకు ఇరువైపులా వందలాది ఇసుక లారీలు నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో అత్యవసర వైద్య సేవలకు కూడా అంతరాయం ఏర్పడింది. పురుగుల మందు తాగి అస్వస్థతకు గురైన ఓ వ్యక్తిని ఆసుపత్రికి తరలించేందుకు వచ్చిన అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో, కుటుంబ సభ్యులు బాధితుడిని చేతులపై మోసుకుంటూ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఇసుక రవాణాను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ప్రధాన రహదారిపై లారీలను యథేచ్ఛగా నిలిపివేయడం వల్ల సాధారణ ప్రజలతో పాటు అత్యవసర సేవలకు కూడా ఆటంకం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, ఇసుక లారీల పార్కింగ్‌కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి
- రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



**దశ, బూర్గంపాడు :** విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్ర కారం నాణ్యమైన, పోషకాహారం అందించాల ని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదే శించారు. బూర్గంపాడు మండలంలో జిల్లా కలె క్టర్ అంకిత్ సోమవారం ఆకస్మిక తనిఖీలు ని ర్వహించారు. మొదట తెలంగాణ అల్పసం ఖ్యాక గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాలలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గృహాలను పరిశీలిం చారు. కిచెన్ షెడ్‌లో వంటల తయారీ విధానా న్ని పరిశీలించి వంటశాల, భోజనశాల పరిస రాల్లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించా లని సూచించారు. మెనూ చార్ట్‌ను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారమే ఆహారం అందు తున్నదా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెనూ అమ లులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడా లని సూచించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్య తను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను మాత్రమే వంటకు వినియో గించాలని, ఆహార పదార్థాల నిల్వ, వినియో గంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పా టించాలని ఆదేశించారు. విద్యార్థులకు అం దించే ఆహారం నాణ్యత విషయంలో రాజీ ప డవద్దని సూచించారు. విద్యార్థులతో మాట్లా డిన కలెక్టర్ పాఠశాలలో అందుతున్న విద్య, వసతి, భోజనం, తాగునీరు, ఇతర మౌలిక స దుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. నూ తన విద్యా సంవత్సరంలో విద్యార్థుల చేరిక లు, హాజరు శాతం, బోధనా కార్యక్రమాల ని ర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులను అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవస రమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచిం చారు.

**రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా జిల్లా క లెక్టర్ అంకిత్ అన్నారు. మోరంపల్లి బంజర గ్రా మంలోని శ్రీ లక్ష్మి గణపతి ఫెర్టిలైజర్ దుకాణా న్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అవ సరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు తగినంతగా అందుబాటులో ఉన్నా యా లేదా అనే విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. దుకాణం లోని పత్తి విత్తనాల ప్యాకెట్లు, వివిధ రకాల ఎరువులు, పురుగుల మందుల నిల్వలను త నిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి ని ల్వలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. గోదాములో నిల్వ ఉంచిన యూరి యా బస్తాలను పరిశీలించి నిల్వల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. రైతులకు నాణ్యమైన వ్యవసా య ఇన్‌పుట్లు అందించడంలో నిర్లక్ష్యం ఉండ రాదన్నారు. స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిల్వలు, విక్రయాల వివరాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ని రంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశిం చారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్ర యాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే సం బంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపా డు తహశీసిల్దార్ కె.ఆర్.కె.వి ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో జమలా రెడ్డి, ఎంపీవో రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి, వ్యవసాయ శాఖ అధికారి ఏవో శంకర్, హౌసింగ్ ఏడి, జి పి ఓ లు తదిత రులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలపై ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు

- ఆధారాలు ఉంటే చూపించండి.. మేము లెక్కలు చూపించడానికి సిద్ధం
- జానంపేట సర్పంచ్ పూనం ఉమా మహేశ్వరి ఆవేదన



**దశ,పినపాక:** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తున్న సర్పంచులపై కొందరు గుత్తేదారులు అసత్య ఆరోపణలు చేస్తూ గిరిజన సర్పంచులను మానసికంగా వేధించడం బాధాకరమని జానంపేట గ్రామ సర్పంచ్ పూనం ఉమా మహేశ్వరి అన్నారు. సోమవారం జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో చేపడుతున్న ప్రతి పనిని గ్రామసభ తీర్మానాల ఆధారంగానే నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామసభలో ఆదాయ, వ్యయ వివరాలను కార్యదర్శి పూర్తిగా చదివి వినిపించిన తర్వాతే సభ్యుల సంతకాలు తీసుకుంటున్నామని చెప్పారు. పంచాయతీ పనులకు సంబంధించిన అన్ని రికార్డులు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎవరైనా వివరాలు కోరితే చూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వివరాలు అడిగినా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే, గ్రామాభివృద్ధికి దోహదపడే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అయితే కొంతమంది గుత్తేదారులు ఎంబీ (మెజర్‌మెంట్ బుక్) లు లేకుండా బిల్లులు పాస్ చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని, అలాంటి బిల్లులను ఏ విధంగా చెల్లించాలో జిల్లా కలెక్టర్ స్పష్టం చేయాలని కోరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కొందరు పత్రికల ద్వారా అసత్య ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ఆమె, కావాలనే తమపై దుష్ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనైన ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. గిరిజన సర్పంచులు ఉన్న ప్రాంతాల్లో ఇటువంటి వేధింపులు చేయడం తగదని పేర్కొన్న ఆమె, మీడియా ప్రతినిధుల పట్ల తమకు గౌరవం ఉందని, ఎప్పుడైనా వచ్చి పంచాయతీ రికార్డులను పరిశీలించవచ్చని తెలిపారు. ప్రజలకు, మీడియాకు అవసరమైన సమాచారాన్ని పారదర్శకంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కాజా హుస్సేన్, ఉప సర్పంచ్ రాజేష్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వాడలలో రక్షణ చర్యలు చేపట్టండి

- మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ
- గ్రీవిన్స్ లో జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం



**ద శ , మ ణు గూ రు :** ఏరియాలోని సింగరేణి కార్మికులు నివసిస్తున్న కార్మిక వాడలలో పెరుగుతున్న భద్రతా సమస్యలపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఏరియాలోని పివి కాలనీ, స్పెషల్ డి కార్మిక వాడలలో ఆక్రమణలు, అసాంఘిక కార్యకలాపాలు, అధిక వేగంతో వాహనాల సంచారం, శబ్ద కాలుష్యం, విషజంతువుల బెడద వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నా యని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యు లు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. కాలనీలలో ఖాళీ స్థలాల ఆక్రమణలను సింగరేణి యాజమాన్యం అరికట్టడంతో పాటు రాత్రి వేళల్లో భద్రతా పర్యవేక్షణను పెంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వాహనాల వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని సూచిం చారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సింగరేణి యాజమా న్యం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గా విజ్ఞప్తి చేశారు.

# గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

- పాఠశాలకు వెళ్లేలోపే విషాదం..
  ... దుక్కసాగరంలో అంజనాపురం గ్రామం.
- వ్యవసాయం, విద్యా సేవలను సమన్వయం చేస్తూ ఆదర్శంగా నిలిచిన సపావట్ శంకర్

**దశ బూర్గంపాడు:** బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలో సోమవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సపావట్ శంకర్ (49) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ లోకం శోకసంద్రంలో మునిగిపోయింది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ ఇటీవల వరకు మోరంపల్లి బంజర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా తన స్వగ్రామమైన అంజనాపురం పాఠశాలకు బదిలీపై వచ్చారు. దీంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కూడా ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఆ ఆనందం ఎక్కువ రోజులు నిలవకముందే విషాదంగా మారింది.

సోమవారం ఉదయం మోరంపల్లి బంజర్‌లో టిఫిన్ చేసిన శంకర్, పాఠశాల ప్రారంభానికి ఇంకా కొంత సమయం ఉండటంతో తన వ్యవసాయ పొలానికి వెళ్లారు. వరి సాగు పనుల్లో భాగంగా నారు చల్లేందుకు విత్తనాలు తీసుకుని పొలంలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. కొద్ది క్షణాల్లోనే తీవ్ర గుండెపోటు రావడంతో పొలంలోనే కుప్పకూలిపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అక్కడికి చేరుకునేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు.



ఉపాధ్యాయ వృత్తితో పాటు వ్యవసాయాన్ని కూడా ప్రేమించిన శంకర్, గ్రామ ప్రజలతో ఎంతో సన్నిహితంగా మెలిగేవారు. విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుడిగా, అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి మనిషిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నిన్నటి వరకు అందరితో నవ్వుతూ మాట్లాడిన వ్యక్తి ఒక్కసారిగా మృతి చెందడంతో గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుడు శంకర్‌కు భార్య శరణ్య, చదువుతున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. అమ్మాయి బీటెక్ సెకండియర్ , అబ్బాయి 10వ తరగతి.

కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక పిల్లలు రోదించిన తీరు ప్రతి ఒక్కరినీ కలచివేసింది.

శంకర్ మృతితో అంజనాపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామంలో పలువురు స్వచ్ఛందంగా తమ పనులు నిలిపివేసి ఆయనకు నివాళులర్పించారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తోటి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. విద్యా రంగానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

..మండల మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మృతుడు శంకర్ భౌతిక గాయానికి ఘనంగా నివాళులర్పించి ఆత్మ శాంతి చేకూరాలని , కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "శంకర్ కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే కాదు.. ప్రతి ఇంటి మనిషి. విద్యార్థుల భవిష్యత్తు కోసం తపించే గురువు, రైతు కుటుంబాల కష్టాలు తెలిసిన రైతు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం చేశారు. సపావట్ శంకర్ అకాల మరణం అంజనాపురం గ్రామానికే కాకుండా ఉపాధ్యాయ లోకానికి కూడా తీరని లోటుగా మిగిలిందని పలువురు పేర్కొన్నారు.

# పెంచిన ఎరువు ధరలు తగ్గించాలి: సిపిఐ

**దశ బూర్గంపాడు:** పెంచిన ఎరువు ధరలు తక్షణమే తగ్గించాలని సిపిఎ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం డిమాండ్లపై ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం అందించారు. భారీగా పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని, రైతు భరోసా మొత్తంగా రైతు ఖాతాలో జమ చేయాలని, పంటల బీమా పథకాన్ని రూపొందించే అమలు చేయాలని, యూరియా యాప్ ను తొలగించాలని అఖిల భారత కిసాన్ సభ ఇటీవల బుద్ధగయబీహార్ లో జరిగిన జాతీయ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా బూర్గంపాడు ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం తాసిల్దార్ కె ఆర్ కె వి.ప్రసాద్ కి ఇవ్వడం జరిగింది. 50 కిలోల ఎరువుల బస్తా ధరలు విపరీతంగా పెరిగాయని 1) కాంప్లెక్స్ (143514) పాత ధర రూ 1900 ఉంటే 2350 కి పెరిగగా, కాంప్లెక్స్ (24240) పాత ధర 2000 ఉంటే 2300 , (10 26 26) పాత ధర 1800 ఉంటే 2 150, (16 16 16) పాత ధర 1675 ఉంటే 2050 , (15 15 1509) పాత ధర 1650 ఉంటే 1950, (16 20 0 13) పాత ధర 1400 ఉంటే 1750, ఎం ఓ పి పాత ధర 1850 రూపాయలు ఉంటే 1975 కి పెరిగాయని తెలిపారు.



పెంచిన ఎరువుల ధరలను ,డీజిల్ పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం వహించాలని, కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడానికి నికరమైన ప్రయత్నం కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తున్నామన్నారు. యూరియా యాప్ ను రద్దు చేయాలని రైతు భరోసాను మొత్తంగా ఒకే దఫాలో అన్ని ఎకరాలకు జూన్ 30వ తారీఖున రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలనీ పంటల ఖర్చుకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని నకిలీ విత్తనాలను, నకిలీ పురుగుమందులను అమ్మే వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి శిక్షించాలని పంటల రుణమాఫీ చేయాలని రెండు లక్షలకు పైగా ఉన్న రుణాన్ని మాఫీ చేయాలనీ రాష్ట్రస్థాయి పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలన్నారు. వాతావరణ అసమతుల్యత ఏర్పడిన పరిస్థితులలో గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పంటల బీమా ను అమలు చేయాలన్నారు.